www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 16 ఏప్రిల్ 2023

5

కాకినాడ



ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లా వ్యాప్తంగా పదోవ తరగతి పరీక్షలు శనివారం తో ముగిసాయి. జిల్లా వ్యాప్తంగా 136 కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష జరిగినట్లు ఆర్‌జెడి నాగమణి, డిఇఒ కెవిఎస్ అప్పన్నపూర్ణ తెలిపారు. జిల్లాలో 27,588కి 27,433 మంది హాజరయ్యారు. 99.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ 40, డిఇఒ 7 కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు నుండి చివరి రోజు వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ, రెవెన్యూ సచివాలయ సిబ్బంది కృషి చేశారన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా, ఉపాధ్యాయులు అందరి కృషి అభినందనీయమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ శ్రీరమణి

యూనిఫాం తయారీకి సహకరించాలి

- ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలతో డిఆర్‌డిఎ పీడీ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం దుస్తుల తయారీకి అన్ని యాజమాన్యాలు సహకరించాలని డిఆర్‌డిఎ పీడీ శ్రీరమణి కోరారు. శనివారం స్థానిక టిటిడిసిలో జిల్లాలోని పలు ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పీడీ శ్రీరమణి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో విద్యార్థులకు యూనిఫాం దుస్తులను నాణ్యత ప్రమాణాలతో స్వల్పకాలానికే తిరిగి ఇచ్చేందుకు డిఆర్‌డిఎలోని మహిళ డ్వాక్రా సిబ్బంది సంసిద్ధంగా ఉన్నారన్నారు. డ్వాక్రా సిబ్బందికి ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు ప్రయివేట్ విద్యాసంస్థలు తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల యూనిఫాం దుస్తులు కుట్టేందుకు ఆర్డర్లు ఇవ్వాలని పీడీ కోరారు. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు దీనిపై అంగీకరించారు. అనంతరం టిటిడిసి ఆవరణలో ఉన్న కుట్టు మిషన్లను ఆమె పరిశీలించారు. సమావేశంలో ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య, ఎపిఎం ప్రశాంతి, డిఆర్‌డిఎ సిబ్బంది జిల్లాలోని ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై కన్నబాబు ఆగ్రహం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

విశాఖ ఎయిర్ పోర్ట్‌లో 2018 అక్టోబర్‌లో ఒక ప్రతిపక్ష నేతపై హత్య యత్నం జరిగితే కోడి కత్తి కేసని చంద్రబాబు, ఎల్లో మీడియా ఎగతాళి చేశారని రూరల్ నియోజకవర్గం ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పేర్కొన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మధ్య కోడి కత్తి తగిలి ఇద్దరు చనిపోయారని మీ ఈనాడు పత్రికే రాసిందన్నారు. జగన్‌పై హత్యాయత్నం జరిగిందని ఛార్జిషీటులో పేర్కొని నిర్ధారించిందని చెప్పారు. చంద్రబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఈనాడు అచ్చేస్తుందని ఈనాడు కథనంలో దీనిపై తీర్పు కూడా ఇచ్చేశారని తీర్పులు ఇవ్వడానికి మీరెవరని మీకు ఏం హక్కుందని ప్రశ్నించారు. ఎన్‌ఐఎ ఈ కేసును లోతుగా దర్యాప్తు చేయమని కోరితే మీకు ఇబ్బంది ఏమిటని మీరెందుకు బుజాలు తడుముకుంటున్నారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయనకు భాధ్యత లేదా అని నిందితుడు కత్తి భుజానికి కాకుండా మెడకు తగిలి ఉంటే పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ భారతి గృహిణిగా తల్లిగా, పారిశ్రామిక వేత్తగా విజయం సాధించారన్నారు. భారతి పై మాట్లాడేందుకు టిడిపి నేతలకు కొంచెమైనా జ్ఞానం సంస్కారం ఉండాలని హితావు పలికారు. ఇవే మాటలు మీ ఇంట్లో ఆడవారిపై మాట్లాడితే తట్టుకోగలరాని ఆయన ప్రశ్నించారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

- రైతు సంతృప్తి ప్రధానం
- పౌర సరఫరాల కమిషనర్ అరుణ్‌కుమార్
- జి.మేడపాడులో బొండాల ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

రబీ (2022-23) సీజన్‌కు సంబంధించి రైతులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ విధానాన్ని అమలుచేయాలని పౌర సరఫరాల కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ అధికారులకు సూచించారు. మద్దతు ధరకు ధాన్యం సేకరణపై అధికారులకు మార్గనిర్దేశం చేసేందుకు, క్షేత్రస్థాయి సన్నద్ధతను పరిశీలించేందుకు శనివారం పౌర సరఫరాల కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ కాకినాడ జిల్లాలో పర్యటించారు. తొలుత కలెక్టరేట్‌లో అరుణ్‌కుమార్ కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలాక్కియాతో సమావేశమై రబీ ధాన్యం కొనుగోళ్లపై చర్చించారు. అనంతరం జెసి ఇలాక్కియాతో కలిసి పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, లీగల్ మెట్రాలజీ, రవాణా తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాలకు రైస్ మిల్లులు అనుసంధానం, టెక్నికల్ సిబ్బంది, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలు, హమాలీలు, గోనె సంచులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మరో రెండు వారాల్లో పంట కోతలు ఊపందుకోనున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లు ప్రణాళికాయుత చర్యలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు కనీస మద్దతు ధర అందించడంతో పాటు మధ్యవర్తులు, దళారులు ప్రమేయం లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేసే విధంగా అధికారులు కృషిచేయాలన్నారు. గన్నీ వినియోగానికి, హమాలీలకు, రవాణాకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని. ఈ ఖర్చులను రైతే భరిస్తే ఇందుకు సంబంధించిన ఛార్జీలను రైతుకు ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. ప్రభుత్వానికి అమ్మాలనుకునే ధాన్యం నాణ్యతను నిర్ధారించేంది ఆర్‌బీకేలేనని ఇందులో వేరే ఎవరి ప్రమేయం ఉండదన్నారు. ఏమైనా ఫిర్యాదులుంటే 1902, 155251 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చని సూచించారు. రైతు సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న ధాన్యం కొనుగోలు విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్‌బీకేలలో సమగ్ర సమాచారంతో పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. అవసరం మేరకు ఆర్‌బీకే స్థాయిలో గన్నీలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గన్నీలు, లేబర్, రవాణా ఈ మూడు చాలా ముఖ్యమైన అంశాలని వీటిపై ప్రధానంగా దృష్టిసారించాలన్నారు. అవసరం మేరకు వాహనాలను ఆర్‌బికెలతో మ్యాపింగ్ చేయాలని కమిషనర్ అరుణ్ కుమార్ సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.పుష్పమణి, జిల్లా పౌరసరఫరాల అధికారి జి.చాముండేశ్వరి, డీసీవో డీకే దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారి ఎ.గాయత్రీదేవి, రవాణా శాఖ అధికారి వీవీ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జి.మేడపాడులో బొండాలు సాగు, దిగుబడు పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జిల్లాలో దాళ్వాలో రైతులు అధికంగా చేయడంతో పాటు, బొండాలు రకాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్‌లు వున్న నేపథ్యంలో బొండాల రకం వరి పంట సాగు, దిగుబడుల అంచనా వేయుటలో భాగంగా కలెక్టరేట్‌లో సమావేశం అనంతరం శనివారం రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్, ఐఎఎస్ అధికారి హెచ్.అరుణ్‌కుమార్ మండలంలోని జి.మేడపాడు గ్రామంలో పర్యటించారు. జిల్లాలో దాళ్వా వరి పంట కోతలు ప్రారంభం అవుతుండగా, మరవైపు ఎంటియు 3626 (బొండాలు) రకం సాగు చేసిన ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం ఇంకా ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో కమిషనర్ అరుణ్ కుమార్ పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 600 ఎకరాలు కోతలు కోశారని వాటిని ఎలా అమ్ముతున్నారు అన్న అంశాలపై కమిషనర్ రైతులను ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. 70 శాతం మంది ఈ ప్రాంత రైతులు బొండాలు రకం సాగు చేశామని, ఎకరాకు బొండాల రకం ధాన్యం సుమారు 48 నుండి 55 వరకూ బస్తాలు దిగుబడి వచ్చే అవకాశం ఉందని, బొండాల రకాన్ని పభుత్వం కొనుగోలు చేసేలా చూడాలని కమిషనర్ అరుణ్‌కుమార్‌ను రైతులు కోరారు.బొండాలు రకం కొంతమేర కొనుగోలు చేయనున్నట్లు కమిషనర్ రైతులకు హామీ ఇచ్చారు. టిప్పర్ల ద్వారా ధాన్యం మిల్లులకు తరలిస్తే ఎలా వుంటుందని రైతులను ప్రశ్నించారు. అందుకు రైతులు సుముఖత వ్యక్తం చేయగా, ఈ విధానం వల్ల గోనే సంచులతో పని ఉండదని కమిషనర్ చెప్పారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలాక్కియా, ట్రైనీ కలెక్టర్ ప్రకార్ జైన్, సివిల్ సప్లై డిఎం పుష్పమణి, కాకినాడ వ్యవసాయశాఖ ఎడిఎ జివి పద్మశ్రీ, మండల తహశీల్దార్ లక్ష్మీ నరసకుమారి, ఎఒ ఇమ్మిడిశెట్టి సత్య, రైతులు, విఆర్‌ఒలు, ఎఇఒలు పాల్గొన్నారు.



జి.మేడపాడులో బొండాలు రకం దిగుబడులు పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ్ కుమార్

సమష్టి కృషితోనే లక్ష్యాలు సుసాధ్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

సమష్టి కృషితోనే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధ్యమవుతాయని వయోజన విద్య రాష్ట్ర సంచాలకులు ఏలూరుపాటి వెంకట సుబ్రహ్మణ్య సూర్యనారాయణ అన్నారు. స్థానిక నాగమ్మపేటలోని వార్డు సచివాలయాన్ని శనివారం ఆయన సందర్శించి సుస్థిర అభివృద్ధి రికార్డులు పరిశీలించారు. విద్యకు సంబంధించి సచివాలయ పరిధిలో బడి ఈడు పిల్లలందరూ బడికి వెళుతున్నది లేనిది, మధ్యలో బడి మానేసిన వారి వివరాలు తెలుసుకున్నారు. 10 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్కులైన కౌమార బాలికల వివరాలు తెలుసుకున్నారు. కౌమార బాలికలు, గర్భిణులలో రక్త హీనత, మహిళల సామాజిక భద్రతలో మహిళా పోలీసుల పాత్రపై ఆయన వివరించారు. ప్రతి అంశంపై పూర్తి వివరాలతో రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాకినాడ వయోజన విద్య ఉపసంచాలకులు పి.పోశయ్య, సహాయ ప్రాజెక్టు అధికారి వి త్రిమూర్తులు, అసిస్టెంట్ మేనేజర్ ఏ రాజేష్, సచివాలయ అడ్మిన్ ఆచంట రవి కిరణ్,ఎ డ్యుకేషనల్ సెక్రటరీ ఆర్ జగదీష్, ఎఎన్ఎం ముంతాజ్ బేగం, మహిళా పోలీసు కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

మ్యానిఫెస్టోలో 98 శాతం హామీలు నెరవేర్చాం

ప్రజాశక్తి - కోటనందూరు

జగన్ పాలల్లో మేనిఫెస్టోలో 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనిని రోడ్లో భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. శనివారం నాడు తుని పట్టణంలో తన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ మా భవిష్యత్ నీవే జగన్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విస్తతంగా సాగుతున్న నేపథ్యంలో ప్రజల వద్దకు పాలకులు గృహ వారధిలో వాలంటీర్లు వెళ్లినప్పుడు ప్రజల బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రభుత్వంపై చంద్రబాబు, యనమల రామకృష్ణుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. యనమల రామకష్ణుడు మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి, ఎలాగైనా అధికారం చేపట్టాలని ఆలోచనతో కుట్రలు పొందుతున్నారని ఈ విషయాన్ని ప్రజలు ఎవరూ నమ్మొద్దని అన్నారు. రామకష్ణుడు తుని నియోజకవర్గంలో విజయం సాధించడం కోసం కహనా నాయకులం దరినీ కాకినాడ పిలిపించుకుని రాజకీయ ఎత్తుగడలు, పన్ను తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలో కుతంత్రాలు చేసిన తునిలో యనమల సోదరులను ఎవరూ నమ్మరు అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలు దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదు అని గుర్తు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రాజా

సీనియర్ పాత్రికేయునికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉద్యోగం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దార్ల మాణిక్యం 98-డిఎస్‌సిలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందారు. గండేపల్లి మండలం ఈనాడు విలేఖరిగా 25 ఏళ్లు నిరాడంబ రంగా పనిచేసి నేడు ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టనున్నారు. డిఎస్‌సి-98 క్వాలిఫైడ్ టీచర్స్ జాబితాలో జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో వెంగయ్య పేట పాఠశాలలో ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాణిక్యాన్ని పలువురు పార్టీల నాయకులు, మిత్రులు, పాత్రికేయులు అభినందించారు.

రీ సర్వేతో శాశ్వత భూహక్కు

ప్రజాశక్తి - కోటనందూరు

రీ సర్వే సమగ్ర భూ హక్కు కార్యక్రమం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందని కోటనందూరు సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి అన్నారు. కోటనందూరులో శనివారం రీ సర్వే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిం చారు. రీ సర్వే ద్వారా భూ యజమానులకు సర్వహక్కులు పొందడంతో పాటు, అన్యాక్రాంతానికి గురైన, రికార్డుల ప్రకారంగా భూమి లేకపోయిన ప్పటికీ సరిచేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. దీని ద్వారా రైతులకు ప్రభుత్వం అందిస్తే అందించే సంక్షేమ పథకాలను పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గరిసింగు దొరబాబు, దార్ల సూర్యచంద్ర, కె. రాము, మహాలక్ష్మి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన కాకినాడలోని టిడ్కో ఇళ్ల సముదాయాన్ని సందర్శించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిని, అక్కడ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నిర్మిస్తున్న రహదారులు, డ్రెయినేజీలు,1.5 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. 2056 ఇండ్లకుగాను మొదటి విడత 1152 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు కమిషనర్‌కు వివరించారు. వివిధ దశల్లో ఉన్న పనులన్నింటిని మరింత వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా నిర్ణీత గడువులోపు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం కమిషనర్ చొల్లంగి లే అవుట్‌ను సందర్శించారు. టిడ్కో ఇండ్లను సందర్శించిన అనంతరం కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. తొలి విడత సిద్ధం చేసిన 1152 టిడ్కో ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు..119 మంది లబ్ధిదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బ్యాంకు లింకేజీ ప్రక్రియను కూడా వెంటనే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వమౌలిక సదుపాయాల కల్పనను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియంవద, కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ రామలక్ష్మి పట్నాయక్, టిపిఆర్ఓ మానే కష్ణమోహన్, టిడ్కో ఇఇ రిటా, డిఇ టి. రాజు, కార్పొరేషన్ డిఇ మాధవి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్ రాజు, ఎఇలు వై నాగేశ్వరరావు, మోహన్ పాల్గొన్నారు.



టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్



సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 35 సిఎల్‌లు అమలు చేయాలి

- జిజిహెచ్ సూపరింటెండెంట్ కు సిఐటియు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరికీ 35 క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్ట్ హేమలతా దేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర పబ్లిక్ సెలవులు అమలు కాని ఉద్యోగులు అందరికీ 35 క్యాజువల్ లీవులు ఇప్పించాలన్నారు. జిజిహెచ్‌లో కూడా ఎఫ్.ఎన్.ఓ., ఎం.ఎన్.ఓ., ల్యాబ్ టెక్నీషియన్, ల్యాబ్ అటెండెంట్, రేడియో గ్రాఫర్ తదితర క్యాడర్ ఉద్యోగుల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే వారికి 35 క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. దీనిపై సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వులు పరిశీలించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిజిహెచ్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు డి. పుష్పరాగం, జి.స్వామినాయుడు, విజయ్, వెంకటేష్, రమేష్, శివప్రసాద్, లక్ష్మీ, వసంత, శాంతి, శ్రీదేవి, మహేశ్వరి, సింధు, మేరీ, కళ్యాణి, అరుణ్, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

జి.మేడపాడులో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జి.మేడపాడులో శనివారం పాలబంద వీధిలో వాటర్ ట్యాంక్ వద్ద కార్యకర్తలు ఏర్పాటుచేసుకున్న వైఎస్సార్ విగ్రహాన్నిఎపీ స్టేట్ హౌసింగు కార్పోరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దవులూరి దొరబాబు ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు మోరంపూడి రంగా అధ్యక్షతన గ్రామ పంచాయతీ వద్ద వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఎన్నికల మేనిపెస్టోలో ఇచ్చిన హామీలు 96 శాతం అమలుచేసిన జగన్‌ను ప్రజలు విశ్వసించాలన్నారు. అనంతరం రూ.36.44 కోట్లు ఆసరా నిధుల చెక్కును, రూ.77.45 లక్షలు 119 మందికి ఇబిసి నేస్తం పథకం నిధులను దొరబాబు పంపిణీ చేపట్టారు.కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోరంపూడి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు వెలిశెట్టి నరేష్, మండల వైసిపి అధ్యక్షులు తాటికొండ అచ్చిరాజు (బాబ్జీ), గ్రామ సర్పంచి, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దవులూరి దొరబాబు

క్రమశిక్షణే ధ్యేయంగా విద్యాబోధన

- వివేకానంద విద్యా సంస్థల కరస్పాండెంట్ సరోజని

ప్రజాశక్తి - సామర్లకోట

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే వివేకానంద స్కూల్స్ ధ్యేయమని వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ బిఎఎస్ సరోజినీ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక వివేకానంద స్కూల్ 14వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పుతూ వారి అభ్యున్నతికి తళికృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడం ద్వారా విద్యార్థి తల్లిదండ్రు లతో కూడా స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. వివేకానంద పాఠశాలల్లో గణిత క్లబ్ ఆంగ్ల క్లబ్బుల ఏర్పాటుకు, ఆరవ తరగతి నుండి కోడింగ్ నేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న విద్య సంవత్సరంలో అబాకస్‌ను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు విద్యార్థి నైపుణ్యం మెరుగు పడేలా రానున్న రోజుల్లో స్థిరపడేందుకు పునాదులుగా ఆంగ్ల, గణిత బుక్లబ్బులు ఉపయోగపడతాయని అన్నారు. వచ్చే ఏడాది రామచంద్రపురంలో నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపాల్ బలరాం మహంతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరస్పాండెంట్ సరోజని



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కన్నబాబు

'జల జీవన్ మిషన్' పనులు వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడరూరల్


కాకినాడ రూరల్ కరప మండలాలలో జల జీవన్ మిషన్ పథకం పేరిట జరుగుచున్న పనులపై ఎంఎల్‌శ్రీ కురసాల కన్నబాబు గ్రామీణ నీటి సరఫరా అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతిలో వున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకుని రావలసినదిగా ఆదేశించారు. ఈ వేసవిలో నీటి ఎద్దడి గల ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయవలసినదిగా ఆదేశించారు .తూరంగి సిపిడబ్ల్యూఎస్ స్కీమ్‌ను అభివృద్ధికి రూ.10లక్షల సిఎండిఎఫ్ నిధులు మంజూరు చేశామని, ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్ట వలసినదిగా ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం నేమాం, పండూరు, తిమ్మాపురం సూర్యారావుపేట జగనన్న హౌసింగ్ లే-అవుట్‌లలో జల జీవన్ మిషన్ పథకంలో శాశ్వత మంచినీరు అందించడానికి రూ.14.95 కోట్ల మంజూరు అయ్యాయన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం.శ్రీనివాస్, ఇఇ కెవివి. చౌదరి, డివైఇఇ దేవి, ఎఇ బివి.మారుతీరామ్ పాల్గొన్నారు.

యర్రవరంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని ఎర్రవరం గ్రామం గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ప్రారంభించారు. జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రంలో వాహన దారులకు, పాదచారులకు మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నీరుకొండ సత్యనారాయణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కార్టూ'నిజం'



మళ్లీ పాత పాటే పాడిన..
మోడి ప్రభుత్వం..!!

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్ళరేవు


సుంకరపాలెం పంచాయతీ సాయి చంద్ర కాలనీలో స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జక్కల ప్రసాద్ బాబు, మోర్థ అర్జునరావు, సాయి చంద్ర కాలనీ ప్రజలు, స్థానిక యువకులు పాల్గొన్నారు. **కాజులూరు** మండలంలోని మంజేరు గ్రామంలో శనివారం సర్పంచ్ గుంటూరు అప్పారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మాత భారతి మురళి, సహకార సంఘం అధ్యక్షులు గండి కిషోర్ స్థానిక నాయకులు, జై భీమ్ యూత్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాణా సంచా కాల్పులు, తీన్మార్ డప్పులు, గారడి నత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గుంటూరు అప్పారావు అన్నదానం ఏర్పాటు చేశారు.



సాయి చంద్ర కాలనీలో అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు, ఈశ్వరరావు

వ్యాసరచన, రంగవల్లుల పోటీలు

సామర్లకోట బ్రౌన్ పేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, నాలుగవ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో బ్రౌన్ పేట డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో పట్టణ పరిధిలోని హైస్కూల్ విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు, మహిళలకు రంగవల్లుల పోటీలను శనివారం నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి నిర్వహించిన పట్టణస్థాయి వాలీబాల్ పోటీల్లో పది టీములు పాల్గొన్న ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. వాలీబాల్ పోటీల్లో విన్నర్స్ గా బ్రౌన్ పేట 1, టీము, రన్నర్స్‌గా కోదండరాంపురం వన్ టీము విజయాన్ని సాధించగా మూడో విజేతగా సామర్లకోట గాంధీనగర్ టీమ్ కైవసం చేసుకొన్నాయి. అలాగే వ్యాసరచన పోటీల్లో 24 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. రంగవల్లుల పోటీలోనూ ముగ్గురు మహిళలను విజేతలుగా ఎంపిక చేశారు. కాగా వీరికి ఆదివారం సాయంత్రం జరిగే బహిరంగ సభలో పట్టణ ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందించనున్నట్లు అధ్యక్షులు సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో న్యాయ నిర్ణయతలుగా అందుగుల రాధాకృష్ణ, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎండీవి ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ సుభాకర్, సిద్దు, ఏ సత్యనారాయణ, కన్నా, పి అశోక్, కె లోవరాజు, లక్ష్మీపతి, సలాది వెంకటేశ్వరరావు సేవలు అందించారు.



కాజులూరులో సర్పంచ్ అప్పారావు, ప్రజాప్రతినిధుల నివాళి

నేరాలు ఘోరాలు

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మోటర్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్న పూర్వ విద్యార్థిని ప్రత్తిపాడు ఎస్ఇబి అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ అశోక్ తెలిపారు. కోనసీమ జిల్లా కొత్తపేట శతాబ్ది డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి దేగల సంజీవ్ తన యాక్టివా మోటార్ సైకిల్‌పై లంబసింగి నుండి జాతీయ రహదారి మీదుగా గంజాయిని కొత్తపేట తరలిస్తుండగా ప్రత్తిపాడు వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. తాను ఈ గంజాయిని తన కళాశాల డిగ్రీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు తెలిపాడన్నారు. పట్టుబడ్డ గంజాయి మూడు కిలోల వరకు ఉంటుందని దీని విలువ రూ.15 వేలు ఉంటుందని, వివిధచోట్ల విద్యార్థులకు విక్రయించడం వల్ల భారీ మొత్తంలో డబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మోటార్ సైకిల్‌తో పాటు నిందితుడిని కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

యువకుల మృతదేహాలు స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కుళ్ళ వద్ద గోదావరి లో స్నానానికి దిగి గల్లంతయిన ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. ముసినిగొ ప్రాంతం సమీపంలో 100 మీటర్ల పరిధిలో మృతదేహాలు లభ్యం అయ్యాయని ఎస్ఐ. చిరంజీవి చెప్పారు. గోదావరిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు శుక్రవారం గల్లంతైన విషయం విదితమే. ఈ సంఘటన కుళ్ళ గ్రామం వద్ద చోటు చేసుకుంది. మృతులు కొప్పిసెట్టి సాయిరాం, పితాని రాజేంద్ర,మట్టపర్తి ఆనంద్ లు గా గుర్తించారు. మృతదేహాలను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. సి.ఐ.దుర్గారావు పర్యవేక్షణ లో దర్యాప్తు చేస్తున్నారు.

బైకు నుంచి పడి యువకుని మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని ద్రాక్షారామ కోటిపల్లి రోడ్ లో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమ క్రోస పాలెం గ్రామానికి చెందిన పెనుమల్ల సాయికుమార్ రెడ్డి తన పల్సర్ బైక్‌పై కోటిపల్లి వైపు వెళుతూ ద్రాక్షారామ వెంకటయ్యపాలెం మధ్యలో ఒక వ్యక్తి అడ్డు రావడంతో సడన్ బ్రేక్ వేశాడు. దీంతో బైక్ నుండి కింద పడిపోగా తలకాయకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు ఇతనుతోపాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసి ద్రాక్షారామ ఎస్ఐ బి.వినోద్ దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో పడి మహిళ మరణం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం కామనగరువు సమీపంలో శనివారం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో పడి మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం మెట్ల కాలనీకి చెందిన సుంకర నాగమణి కి వివాహమై ఇద్దరు కుమారులు; ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె పుట్టిన తర్వాత తన భర్త చనిపోయాడు. అప్పటినుండి ఆమె మతిస్థిమితం లేదు. అమలాపురం సలాం మానసిక ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆమె కామనగరువు ఇరిగేషన్ కాలువలో పడి చనిపోయినట్లు ఆమె బంధువులు ఇచ్చిన ఫిర్యాదు రిపోర్ట్ పై ఎఎస్ ఐ ఆర్.గోపాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తేనెటీగల దాడిలో గీత కార్మికునికి గాయాలు

ప్రజాశక్తి - కాజులూరు

కల్లు తీసేందుకు తాడి చెట్టు ఎక్కిన గీత కార్మికుడు పిల్లి గోవిందుపై తేనెటీగలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు, సర్పంచ్ గంజా దేవి సూరిబాబు తెలిపారు. శనివారం తాడి చెట్టు ఎక్కుతుండగా తేనెటీగలు దాడి చేయడంతో కిందకు దిగి పక్కనే ఉన్న పంటకాల్వ లోకి దూకేయడంతో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు. సర్పంచ్, స్థానికులు దుగుదుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగని చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సోషల్ పరీక్షకు 15 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని 9 పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి సోషల్ పరీక్షకు శనివారం 15 మంది విద్యార్థులు హాజరుకాలేదని ఎంఇఒ వై శివరామకృష్ణయ్య తెలిపారు. మొత్తం 1620 మంది విద్యార్థులకు గానూ 1605 మంది హాజరైనారని, 15 మంది హాజరుకాలేదని వివరించారు. మండలంలోని ఉండూరు జడ్‌పి హైస్కూల్లో పరీక్షా కేంద్రంను స్క్వాడ్ ఆఫీసరు కుర్మారావు తనిఖీలు చేసి పరిశీలించగా, సామర్లకోట జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రంను తాను పరిశీలించినట్లు ఎంఇఒ శివరామకృష్ణయ్య తెలిపారు. దాదాపుగా టెన్త్ మేజర్ సబ్జెక్టులు పూర్తికాగా ఈ నెల 17,18 తేదీల్లో వోకేషనల్ సబ్జెక్టులకు పరీక్షలు ఉంటాయన్నారు. సోషల్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందన్నారు.

వెదురుమూడిలో పూలే విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడిలో ఏర్పాటు చేసిన జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారంటూ తొలగించిన విగ్రహాన్ని ఎట్ట కేలకు శుక్రవారం రాత్రి యథాస్థానంలో నెలకొల్పారు. ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణ, స్థానిక పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ శెట్టిబలిజలతో శుక్రవారం రాత్రి జరిగిన చర్చలు విఫలం కావడంతో పూలే విగ్రహావిష్కరణ జరిగింది. కాగా 54 మంది పైపెట్టిన కేసులు ఎత్తి వేయించేందుకు కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు హామీ ఇచ్చారు. శనివారం తాత పూడిలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరారావు మాట్లాడుతూ ఎట్టకేలకు విగ్రహం ఏర్పాటు చేయడం బీసీల విజయమంటూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

లో ఓల్టేజి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - గండేపల్లి

ఉప్పలపాడు గ్రామంలో బిసి, ఎస్‌సి పేటలో చాలాకాలంగా విద్యుత్ సమస్య ఉందని కాలనీవాసులు సర్పంచ్ అడబాల రామాంజనేయులకు తెలియజేశారు. విద్యుత్ లో ఓల్టేజి సమస్య గురించి స్థానిక ఎంఎల్ఎ జ్యోతుల చంటి బాబుకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ అధికారులకు తెలియజేశారు. విద్యుత్ అధికారులు 40 కెవి 3 ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందజేశారు. శనివారం విద్యుత్ సిబ్బంది వైర్లు లాగి ట్రాన్స్ఫారం అమర్చారు. ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబుకు, సర్పంచ్ అడబాల రామాంజనేయులు కు, విద్యుత్ సిబ్బందికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు

యానాం వార్తలు



సేవలందించిన సమతా సైనిక్ దళ్ సభ్యులు

అంబేద్కర్ జన్మస్థలంలో సమతా సైనిక్ దళ్ సేవలు

ప్రజాశక్తి - యానాం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లా మౌ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో కవాతు నిర్వహించి, సందర్శకులకు రెండు రోజుల పాటు సేవలు అందించినట్లు ఎపి, యానాం సమతా సైనిక్ దళ్ ఛీఫ్ కమాండర్ బత్తుల జాగత్ కుమార్ తెలిపారు. ఎవిఆర్, ముద్రే మీరాసాహెబ్, కొల్లా బత్తుల ప్రసాద్, పెయ్యల దుర్గా ప్రసాద్, గెడ్డం శ్రీను, బొంతు రాజేంద్ర, అల్లంపల్లి సత్యనారాయణ, వరసాల దుర్గా ప్రసాద్, పిల్లి ప్రసాద్, బూసి ప్రవీణ్, చొక్కా నాగరాజు పాల్గొన్నారన్నారు.



జగన్నాథరావు విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

జగన్నాథరావుకు నివాళి

ఫ్రెంచ్ కాలంలో మేయర్ గా పనిచేసిన స్వాతంత్ర సమరయోధుడు యర్రా జగన్నాథరావు వర్థంతి సందర్భంగా శనివారం యానాంలో సమాచార శాఖ అధ్వర్యంలో స్థానిక ఫెర్రీ రోడ్డులోగల ఆయన విగ్రహానికి ఆర్ఎఒ ఆర్ మునిస్వామి, ఎస్‌పి రఘునాయిగన్‌లు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఖండవల్లి రామకష్ణ, మద్ధింశెట్టి జియన్న, కెఎల్ వి ప్రసాద్, చెక్కల అరుణ్ కుమార్, సీతారామరాజు పాల్గొన్నారు.

ధవళేశ్వరం-యానాం పంపింగ్ స్కీమ్‌కు మరమ్మతులు

ధవళేశ్వరం గోదావరి నుంచి యానాం వరకు సుమారు 64 కిలోమీటర్లమేర సుమారు రూ.54కోట్ల స్కీమ్ తో పాటు తాగునీటి పైపులైను గతంలో నిర్మాణం చేశారని అయితే నీరు వ్యయంతో పంపింగ్ మాత్రం రాకపోవడంతో పంపింగ్ స్కీమ్ వద్ద మరమ్మతు పనులు చేపట్టడానికి పూడికను తొలగించడానికి పుదుచ్చేరి చీఫ్ ఇంజినీరుతో మాట్లాడినట్లు ఎంఎల్ఎ అశోక్ తెలిపారు. దీంతో ధవళేశ్వరం వద్ద పనులు చేయడానికి కార్మికులను ఏర్పాటు చేసుకోవడానికి నిర్ణయించినట్లు తెలిపారు. పంపింగ్ స్కీమ్ ప్రారంభమైతే మూడు క్యూసెక్కుల చొప్పున నీటిని తరలించడానికి మార్గం సులభము వుతుందన్నారు.



ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ అశోక్

ముస్లిములకు ఎంఎల్ఎ అశోక్ ఇఫ్తార్ విందు

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శనివారం జామియా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. ముస్లింలు ఆర్థికంగా అభివద్ధి చెందడానికి యువతకు ప్రభుత్వ పథకాలను అమలుచేస్తామన్నారు. కార్యక్రమంలో ఇమామ్ ఎమ్ ఎల్తాన్, మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ తాజుద్దీన్ భాషా, కరీమ్, జిలానీ, రిజ్వాన్, సుభహానీ, మొహమ్మద్ ఫిరోజ్ బిస్మిల్లా యూత్ సభ్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందించిన ఎంఎల్ఎ అశోక్

క్రికెట్ విజేతలకు బహుమతులు

దరియాలతిప్పలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు యానాం ఐ ఆర్ బి టీం, ఫరం పేట టీమ్లు ఫైనల్ కు చేరుకుని పోటీ పడగా ఫరంపేట టీమ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు కన్నీడి నాగార్జున, క్స్, రేవు వరుణ్, గెడ్డం రాజబాబు ,కొప్పిరెడ్డి రాజు, కన్నీడి నవీన్, జగడం ధర్మారావులు నిర్వాహకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కాకి నాగేశ్వరరావు, ములపర్తి అప్పారావు, కొల్లు నూకాంభరం పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

యానాం పట్టణ పరిధిలోని స్థానిక కురసంపేటలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి శనివారం రూ.5 లక్షల విలువచేసే 100 కె వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. దీనిపై ఎంఎల్ఎ అశోక్, విద్యుత్ శాఖ జెఇ మూర్తి,ఎఇ లంక కష్ణారావు, సిబ్బందికి గ్రామ ప్రజలు కతజ్ఞతలు తెలియజేశారు.

సెగలు.. పొగలు..

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు ఎండలు సెగలు పుట్టిస్తుంటే మరో వైపు రాజకీయ పరిణామాలు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం, సిపిఐలు ఐక్యంగా సమరశంఖారావం పూరించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆ పార్టీ శ్రేణులు ప్రారంభించిన 'ప్రచారభేరి'కి విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాత్రలో బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మోదీ సర్కారు తీసుకొస్తున్న మత విద్వేషాలు, దేశ సంపదను కార్పొరేట్‌లకు కట్టబెట్టేందుకు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు వివరిస్తున్నారు. విశాఖ ఉక్కు పోరాటం ప్రారంభించి 700 రోజులు పూర్తయిన విషయం విధితమే. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వ పెద్దలు పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి చట్టసభల్లో ప్రశ్నించిన దాఖలాలు లేవు. అంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో కీలకమైన పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా వంటి అంశాలపై కేంద్రాన్ని నిలదీయడంలోనూ ఆ రెండు పార్టీలు పూర్తిగా విఫలమయాయయి. బిజెపితో అంటకాగుతున్న జనసేనదీ అదేతీరు. ఈ పరిస్థితుల్లో వామపక్ష పార్టీలు పాదయాత్రను చేపట్టి ప్రజలను ఐక్యం చేసి హక్కులు సాధనకు పోరాటాల దిశగా కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా ఈ నెల 28న రాజమహేంద్రవరంలో నిర్వహించబోయే బహిరంగ సభకు కార్యచరణ రూపొందించాయి. ప్రజల భాగస్వామ్యాన్ని కూడగట్టి కేంద్రానికి హెచ్చరిక చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

టిడిపి మహానాడుకు కసరత్తు

తూర్పుగోదావరి జిల్లా నుంచే టిడిపి ఎన్నికల శంఖారావం పూరించేందుకుద సిద్ధమవుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలతో పాటు మహానాడును సైతం రాజమహేంద్రవరంలో నిర్వహించేందుకు ఆ పార్టీ అధినాయకత్వం సమాయత్తమవుతోంది. దీంతో ఆ పార్టీ సీనియర్ నేత, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మహానాడు స్థలాన్ని పరిశీలించే ప్రక్రియ ప్రారంభించారు. ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా సుమారు 10 లక్షల మందితో సభ నిర్వహిస్తామని అంటున్నారు. ఎన్‌టిఆర్ పేరుతో కేంద్రం నాణేన్ని విడుదల చేయటంతో ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తారని సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలకు సొంత ప్రయోజనాల కోసం బిజెపిని ప్రశ్నించటంలేదనే భారాసా చేసిన విమర్శలకు మరింత బలాన్ని చేకూర్చుతోంది. మొత్తం మీద ఈ మహానాడుతో గత వైభవం సాధ్యమా..? అనే సందేహమూ వెంటాడుతోంది. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో తెలుగుదేశం పార్టీ గ్రూపులుగా చీలిపోయిన విషయం విధితమే. ఇటీవల 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమానికి హాజరైన అధినేత చంద్రబాబు సైతం సభాముఖంగానే క్రమశిక్షణే గీటురాయి అని తేల్చి చెప్పారు. మొత్తం మీద ఈ సభ ఆపార్టీకి ఎంత మేరకు కలిసి వస్తుందో వేచి చూడాల్సి ఉంది.

భానుని భగభగలు

జిల్లాలో భానుడు భగ భగలు రోజురోజుకూ అధికమవుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏప్రిల్ నెలలోనే ఇలా ఉంటే మేలో ఎండలు మరింత తీవ్రతరం కానున్నాయి. ఈ వారంలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. రాజమహేంద్రవరంలో అత్యధికంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైన విషయం విధితమే. దీంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సందేహిస్తున్నారు. సాయంత్రం 4 గంటల వరకూ ప్రధాన కూడళ్లు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

ఐపిఎల్ బెట్టింగ్ జోరు...

పోలీసుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ జూదరులకు అడ్డుకట్ట పడటం లేదు. ఐపిఎల్ మ్యాచ్‌లు క్రీడా అభిమానులకు వినోదం పంచుతున్నాయి. ఆ వినోదాన్ని కొందరు ఖద్దరు బాబులు సొమ్ములు చేసుకునే పనిలో పడ్డారు. నూతన సాంకేతికను ఉపయోగించి యువతకు ఎర వేస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు నిర్వహిస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. ఎక్కువగా యువత బెట్టింగ్ మోజులో పడి జీవితాలను నాసనం చేసుకుంటున్నాయి. ఈజీ మనీ పేరుతో బెట్టింగుల్లో డబ్బులు పోగొట్టుకుని చివరకు అప్పుల పాలవుతున్నారు. ఐపిఎల్ నేపథ్యంలో జిల్లాలో రోజుకు రూ.2కోట్లకు పైగా బెట్టింగ్‌లో చేతులు మారుతున్నట్టు అంచనా. పోలీసు అధికారులు మరింత నిఘా పెట్టి కట్టుదిట్టమైనచర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి ముదునూరి



వరుపుల సత్యప్రభను కలిసిన వైసిపి నుంచి టిడిపిలోకిచేరిన ముదునూరి మురళీ కృష్ణరాజు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడుగా ఉంటూ వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, డిసిసిబి డైరెక్టర్ ముదునూరి మురళీకృష్ణ రాజు శనివారం తన అనుచరులతో టిడిపిలో చేరారు. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటుమల్ల రాజ్యలక్ష్మి, ప్రతిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి అసంతృప్తితో శాసనసభ్యునికి వ్యతిరేక వర్గంగా ఏర్పడి తలనొప్పిగా తయార య్యారు. ఇటు వంటి తరుణంలో మురళీకష్ణ రాజు పార్టీని విడిపోవడం నియోజక వర్గంలో పార్టీకి తీవ్ర నష్ట మని విశ్లేషకులు భావిస్తు న్నారు. తెలుగు దేశంలో చేరిన వారిలో మరో ముఖ్య నాయకుడు అన్నవరం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు, మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపిరాజు, జల్లిగంపల ప్రభాకర్ ఉన్నారు. వీరు పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎంవివిఎస్ వర్మ, యనమల కృష్ణుడు సమక్షంలో రాష్ట్ర కార్యాలయంలో చంద్రబాబు నాయుడుని కలిసి పార్టీలో చేరారు. చంద్రబాబు టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తన అనుచరులతో కలిసి ప్రతిపాడు చేరుకుని నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలిశారు.

పెద్దాపురం బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



పెద్దాపురం బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు సాదే నరసింహారావు, సారా రామచంద్రరావు, తాండ్రోతు నూకరాజుల పర్యవేక్షణలో శనివారం బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షునిగా వేదుల సుబ్రహ్మణ్యం (మణి), జనరల్ సెక్రటరీగా కందుల నరేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా చొక్కాకుల రవిబాబు, కోశాధికారిగా దేవునిపల్లి రవి కుమార్, సహాయ కార్యదర్శిగా మడికి రాంబాబు, గ్రంథాలయ సెక్రటరీగా రాగం కామేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా శిలపరశెట్టి విశాలాక్షి, మహిళా రిప్రజెంటేటివ్‌గా బొర్రా విజయలక్ష్మి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యు లుగా అవసరాల వెంకట జనార్ధనం, దేవులపల్లి రామ చంద్రరావు, పిట్ల రమణ, సుకురు దుర్గారావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జమ్మి వెంకట కృష్ణారావు, కొండ్రు సతీష్,కాపవరపు సూర్యప్రభలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు గన్నంరాజు సత్యనారాయణ, జివిఎస్ నారాయణ, రాయుడు, కృష్ణారావు, ఏపిపి మత్యం జయరావు, ఎజిపి ఎం. సోమరాజు అభినందించారు.



ఎస్ఆర్ పేటలో ఇంద్రమ్మ కాలనీలో మట్టితో మూసేసిన ప్రధాన డ్రెయినేజి

అధికారుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం

ప్రజాశక్తి - కోటనందూరు

గ్రామం మధ్యలో ఉన్న ప్రధాన డ్రెయినేజీని మట్టితో పూడ్చి వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్ పేట గ్రామ సర్పంచ్ రుత్తల రాజేశ్వరి ఎంపిడిఒ, ఇతర అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ పేట గ్రామంలో ఇంద్రమ్మ కాలనీలో ఉన్న డ్రెయినేజీ ద్వారా వెళ్లే మురుగు నీరు వెళ్లకుండా ఒక వ్యక్తి మట్టితో కప్పి వేశారన్నారు. కాలనీవాసులు డ్రెయినేజీ మూసి వేయడం వల్ల మురుగునీరు పోయే మార్గం లేక అక్కడే నిల్వ దుర్వాసన వెదజల్లడం, దోమలు , ఈగలు వ్యాప్తి చెందడంతో తమ అనారోగ్యాల ాారిన పడుతున్నామని కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోక పోవడంపై అధికారుల తీరుపై సర్పంచ్ రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆదిత్య పాలిటెక్నిక్ ఆన్‌లైన్‌లో పాలీసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం, రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ నిర్వహించే పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆన్‌లైన్ మాధ్యమంలో ఉచిత శిక్షణా తరగతులు ఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం అవుతు న్నట్లు ఆదిత్య కళాశాలల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. వేయి మందికి పైగా విద్యార్థులు ఈ క్లాసులకు హాజరు కావడానికి ఇప్పటికే రిజిస్టర్ అయ్యారని, ఇంకా ఆసక్తి కల విద్యార్థులు తమ పాలిటెక్నిక్ వెబ్‌సైట్ www.polytechnic.aec.edu.in కి లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వవచ్చని తెలియజేశారు. ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్‌టివివిఎస్ కుమార్ మాట్లాడుతూ మే నెల 10న జరిగే పాలీసెట్ ప్రవేశ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగ దరఖాస్తు చేసుకోవాలని ఇందుకోసం పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, రాజమండ్రీ, గొల్లల మామిడాడలలో గల ఆదిత్య విద్యా సంస్థలలో పోలీసెట్ ఆన్లైన్ అప్లికేషన్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వివరాలకుః 8498053404, 9505518249, 9505518255 నెంబర్లకు సంప్రదిం చాలని తెలియజేశారు. సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాసరెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల డీన్ ఎ వి మాధవరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సిహెచ్ ఇందిరాదేవి కోరారు. శనివారం మండలంలోని మంజేరు చేదువాడ గ్రామాలలో గ్రామసభలు, గృహ నిర్మాణంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలి దీనికి లబ్ధిదారులకు కావలసిన సౌకర్యాలను అధికారులు కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు గుంటూరు అప్పారావు, గంజా దేవి సూరిబాబు పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శృంగార వల్లభ స్వామికి రూ.3.80 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకు న్నారని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ3,20,770,అన్నదాన విరాళాల ద్వారా రూ 49,770,కేశఖండన ద్వారా రూ 9,500 ఆదాయం సంకురిందన్నారు. యాత్రికులక అన్నదానం నిర్వహించామన్నారు. పెద్దాపురంలోని లక్కీ షాపింగ్ మాల్స్ ఆధ్వరంలో చలివేంద్రం ఏర్పాటుచేసి యాత్రికులకు మజ్జిగ పంపిణీ చేశారన్నారు. ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కృష్ణ, స్వచ్ఛంద సేవకులు సహకారాలు అందించారు అన్నారు.

కొబ్బరి చెట్లను పేదలకు పంచాలని డిమాండ్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భూస్వాములకు చెందిన ఉన్న కొబ్బరి చెట్లను పేదలకు పంచాలని సామాజిక కార్యకర్త బీర సత్యనారాయణ డిమాండ్‌చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎదుర్లంక రేవు మొదలు కొని సఖినేటిపల్లి రేవు వరకు రోడ్ల ఇరువైపులా పంచాయతీ, ఆర్‌అండ్‌బి రోడ్లు, కాలువగట్లు, చెరువుగట్లు, పోరంబోకు భూముల్లో కొబ్బరి చెట్లు భూస్వాములు చేతుల్లో ఉన్నాయని వాటిని పేదవ్యవసాయ కూలీలకు పంచాలన్నారు. 99సంవత్సరాలు లీజు పేరుతో అనేకు ఏళ్లుగా కొబ్బరి చెట్లను కొన్ని భూస్వాముల కుటుంబాలు ఫలసాయాన్ని తీసుకుంటున్నారని అన్నారు. భూమిలేని నిరు పేదల వ్యవసాయ కూలీ కుటుంబాలకు వీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా భూస్వామ్య కుటుంబాలు చెల్లించడంలేదన్నారు. తక్షణమే కొబ్బరి చెట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని లేనిపక్షంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు మద్దతుతో ఆందోళన చేపడతామన్నారు.

రూ.2 కోట్ల 32 లక్షలతో జి.వేమవరం అభివృద్ధి



జి.వేమవరం గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ సూరిబాబు

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామాభివృద్ధి కోసం పంచాయతీ, ప్రభుత్వ నిధుల నుంచి రూ. రెండు కోట్ల 32 లక్షలతో జి.వేమవరం పంచాయతీలో ఈ ఏడాది పలు గ్రామాభివృద్ధి పనులు చేపట్టినట్లు సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు తెలిపారు. పంచాయతీ వద్ద శనివారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రెండో విడత గృహ లబ్ధిదారుల పేర్లను సేకరిస్తుందని, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నుంచి ఒక్కో గృహానికి రూ.1,80,000, డ్వాక్రా రుణంగా రూ.30,000 అందు తుందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సుధారాణి, ఎంపిటిసి ఎర్రం నీడి అప్పారావు, ఫీల్డ్ అసిస్టెంట్ డి. సత్యనారాయణ, ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ సిబ్బంది వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పలు వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగనన్న

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలోని పలు వార్డులలో ఆయా వార్డుల కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం మా నమ్మకం నువ్వే జగనన్న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ,విజ్జపు రాజశేఖర్,కాపుగంటి సౌందర్య లక్ష్మి,త్సలికి సత్యభాస్కరరావు,కో ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ,వైసిపి నాయకులు ముమ్మన ప్రకాశం, వీరేశ్వరపు ఏసుబాబు,శ్రీను, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రంగాపురంలో గత రాత్రి అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన సత్తాల నక్షత్రం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ పేర్కొన్నారు. శనివారం సత్తాల నక్షత్రం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి కొంత నగదును, అమలాపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు వంట సామగ్రి, రాష్ట్ర బిసి డైరెక్టర్ కరెళ్ల రమేశ్ బాబు దుస్తులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్వర్గన్ రాజు, సమనస ఎంపిటిసి ఉడుము రామకృష్ణ, వీఆర్వో గణపతి, అక్కిశెట్టి ప్రసాద్, ఉడుము బాలరాజు తదితరులు ఉన్నారు. **మామిడికుదురు** పాశర్లపూడి బాడవలో శుక్రవారం అర్ధరాత్రి వేగి లక్ష్మీ నారాయణ మూడు అంతస్తుల కొబ్బరి గొడౌన్ అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.30 లక్షల కొబ్బరి కాయలు, 15 టన్నుల కొబ్బరి ఈనెలు దగ్ధమైయ్యాయి. సుమారు రూ.60 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. జిల్లా జెడ్‌పి మాజీ చైర్మన్, నామన రాంబాబు, మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు,మద్దాల నాగబాబు తదితరులు శనివారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడుని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.